ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 27.01.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో ఈరోజు నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో విడతల వారీగా జమ చేసే ప్రక్రియ ప్రారంభమైంది.
2. రాష్ట్రంలో పాలనా గడువు ముగిసిన కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక అధికారుల పాలన ఈరోజు నుంచి మొదలైంది.
3. దేశంలోనే రెండో అతిపెద్ద గిరిజన వేడుక అయిన కేస్లాపూర్ నాగోబా జాతర రేపటి నుంచి ప్రారంభమవుతుంది.
4. పద్మ అవార్డుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగిందని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.

-----------

పథకాల అమలు

రాష్ట్రంలో విడతల వారీగా ఈ రోజు నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే ప్రక్రియ ప్రారంభం అయింది. తొలి విడతలో భాగంగా రైతుల ఖాతాల్లో ఎకరాకు 6 వేల రూపాయల చొప్పున రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేయనుంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద మొదటి విడతగా రైతు కూలీ కుటుంబాలకు 6 వేల రూపాయలు అందించనున్నారు. ఇదిలా ఉండగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంపై హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. భూమి లేని రైతు కూలీలకు ఏటా 12 వేలు చెల్లించేలా ప్రభుత్వం పథకం రూపొందించిందని, మున్సిపాలిటీల పరిధిలో ఉన్న రైతు కూలీలకు డబ్బులు ఇవ్వడం లేదని పిటిషనర్ పేర్కొన్నారు. కేవలం గ్రామాల్లో ఉన్న కూలీలకే

ఈ పథకం వర్తింపచేయడం గతంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులకు విరుద్ధమని ధర్మాసనానికి పిటిషనర్ తెలిపారు. వాదనల అనంతరం నాలుగు వారాల్లోగా మున్సిపాలిటీల్లోని రైతు కూలీలను సైతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పరిధిలోకి తీసుకురావాలని ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది.

డెస్క్

ప్రత్యేక అధికారులు:

రాష్ట్ర వ్యాప్తంగా 9 మున్సిపల్ కార్పొరేషన్లు, 120 మునిసిపాలిటీల్లో ఈ రోజు నుంచి ప్రత్యేక అధికారుల పాలన అమలులోకి వచ్చింది. వీటి కాలపరిమితి నిన్నటితో ముగియటంతో, ఆయా పురపాలికల్లో ఈ రోజు నుంచి ప్రత్యేక అధికారుల పాలన అమలులోకి వచ్చింది. తిరిగి మున్సిపల్ ఎన్నికలయ్యే వరకు ఈ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో అధికారులే పాలనా నిర్ణయాలు తీసుకుంటారు. అభివృద్ధి పనులు, బిల్లుల చెల్లింపులు లాంటి అంశాలన్నిటినీ ప్రత్యేక అధికారుల అనుమతులతో మున్సిపల్ యంత్రాంగం నిర్వహించాల్సి ఉంటుంది. కరీంనగర్ కార్పొరేషన్ కాలపరిమితి మాత్రం రేపటివరకు ఉండటంతో అక్కడ బుధవారం నుంచి ప్రత్యేక అధికారుల పాలన అమలవుతుంది. ఈ మేరకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ, పురపాలక విభాగం ముఖ్య కార్యదర్శి దానకిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి మినహా మిగతా జిల్లాల్లో, జిల్లాకొక ప్రత్యేక అధికారి నియమితులు కావటం గమనార్హం.

-------MSL

ప్రత్యేక అధికారులు యాడ్

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల ప్రత్యేక పాలనాధికారిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నియమితులయ్యారు. నల్లగొండ జిల్లాలోని చండూరు, చిట్యాల, దేవరకొండ, హాలియా, మిర్యాలగూడ, నల్లగొండ, నందికొండ మున్సిపాలిటీలకు నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. - పీటీసీ రాజన్న సిరిసిల్ల, నల్లగొండ

నాగోబా జాతర

దేశంలోనే రెండో అతిపెద్ద గిరిజన వేడుక అయిన కేస్లాపూర్ నాగోబా జాతర రేపటి నుంచి ప్రారంభమవుతుంది. ఈ జాతర ఫిబ్రవరి 4 వరకు జరగనుంది. ఈ జాతరకు పొరుగున ఉన్న మహారాష్ట్ర తో సహ సుదూర ప్రాంతాల నుండి ఆదివాసీలు మెస్రం వంశీయులు ఈ జాతరకు తరలి వస్తారు. జాతరలో భాగంగా ఏర్పాటు చేసే ఆదివాసి గిరిజన దర్బార్ ఈ నెల 31న జరుగుతుంది.  నాగోబా జాతర ప్రారంభోత్సవం ఏర్పాట్లను కలెక్టర్ రాజర్షిషా, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తాతో కలసి ఈ రోజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్  రాజర్షి షా మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగే ఈ జాతరకు అవసరమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటుతో పాటు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ జాతరలో ప్లాస్టిక్ వినియోగం, మాంసాహారం, మద్యం నిషేధించినట్లు పేర్కొన్నారు.

పిటిసి నిర్మల్ జిల్లా

దామోదర రాజనర్సింహ

సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలకేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, సిబ్బంది క్వార్టర్ల నిర్మాణానికి 11.50 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.  జిల్లాలో కమ్యూనిటీ ఆసుపత్రి భవనాన్ని నిన్న మంత్రి పరిశీలించారు. ఈరోజు నిధులు మంజూరు చేశారు. పునాదుల స్థాయిలోనే నిలిచిపోయిన 30 పడకల కమ్యూనిటీ ఆసుపత్రిని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే అందోల్, నారాయణఖేడ్ నియోజకవర్గాల పరిధిలోని వట్పల్లి, అల్లాదుర్గం, రాయికోడ్, రేగోడ్, న్యాల్కల్, తదితర మండలాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు.

SANGAREDDY PTC

ముఖ్యమంత్రి పర్యటన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు మధ్యప్రదేశ్ లో ఇండోర్లో జరిగే సంవిధాన్ బచావ్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహా ఇతర రాష్ట్ర మంత్రులు సైతం హాజరు కానున్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సంవిధాన్ బచావ్ నిర్వహిస్తోంది.

డెస్క్

ఫోన్ ట్యాపింగ్ కేసు

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న అదనపు పోలీసు సూపరింటెండెంట్ తిరుపతన్నకు సుప్రీంకోర్టు ఈ రోజు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. గతంలో బెయిలు కోసం తిరుపతన్న హైకోర్టును ఆశ్రయించగా ధర్మాసనం దాన్ని తిరస్కరించింది. దీంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తిరుపతన్నకు బెయిల్ మంజూరు చేసిన జస్టిస్ బీవీ నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం కేసు విచారణకు పూర్తిగా సహకరించాలని, విచారణ జాప్యం చేయడానికి ప్రయత్నించవద్దని సుప్రీం ధర్మాసనం హెచ్చరించింది. సాక్ష్యులను ప్రభావితం చేసినా, కేసులో ఆధారాలు చెరిపేయడానికి ప్రయత్నించినా రాష్ట్ర ప్రభుత్వం బెయిల్ రద్దుకు కోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం తెలియజేసింది.

డెస్క్

ఎంపీ చామల

పద్మ అవార్డుల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ రోజు అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ఎంపీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపిస్తూనే ఉందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిఫార్సులను పరిగణనలోకి తీసుకోకుండా అవార్డులను ప్రకటించారని అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ పన్నులు తెలంగాణే చెల్లిస్తుందన్న ఆయన, తెలంగాణను,

తెలంగాణ ఆత్మగౌరవాన్ని గుర్తించాల్సిన బాధ్యత ఎనిమిది మంది బిజెపి ఎంపీలు, ఇద్దరు క్యాబినెట్ మినిస్టర్ల పైన ఉందని గుర్తు చేశారు.

పీ టీ సీ యాదాద్రి భువనగిరి

బేటీ బచావో - బేటీ పడావో

దేశవ్యాప్తంగా బాలికా విద్యను ప్రోత్సహించడంతో పాటు లింగ వివక్షను రూపుమాపేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమం పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో కామారెడ్డి జిల్లాలో ఈ పథకం ద్వారా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల గురించి జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల ఆకాశవాణి ప్రతినిధి రాజ్ కుమార్ కు వివరిస్తూ..

బైట్

కామారెడ్డి జిల్లా శిశు సంరక్షణాధికారి డాక్టర్ జె. స్రవంతి మాట్లాడుతూ..

బైట్

PTC – కామారెడ్డి

రైతు మహా ధర్నా

రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నల్లగొండ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ రేపు రైతు మహాధర్నా నిర్వహించనుంది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామరావు నేతృత్వంలో ఈ ధర్నా జరగనుంది. రేపు ఉదయం 11 నుంచి 2 గంటల వరకు ఈ మహాధర్నా కొనసాగుతుందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తెలిపారు.

పీటీసీ, నల్లగొండ

ఎల్ఐసీ

ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ మేడ్చల్‌లోని స్ఫూర్తి ఫౌండేషన్‌కు స్కూల్ బస్సు అందించింది. ఎల్ఐసి జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ స్కూల్ బస్సును ట్రస్ట్ డైరెక్టర్

తేజస్వినికి అందజేశారు.  ఈ సందర్భంగా పునీత్ కుమార్ మాట్లాడుతూ 2006లో ఏర్పాటైన ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ విద్య, ఆరోగ్య రంగాల్లో అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు.

పీఎస్

ఎలక్ట్రిషియన్ డే

థామస్ అల్వా ఎడిసన్ జయంతిని పురస్కరించుకొని ఆసిఫాబాద్ జిల్లాలో ఘనంగా ఎలక్ట్రీషియన్ దినోత్సవాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంతో పాటు కాగజ్ నగర్ పట్టణంలో ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో థామస్ అల్వా ఎడిసన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రభుత్వ నుంచి తమకు తోడ్పాటు లభించడం లేదని, సంక్షేమ పథకాలను తమకూ వర్తింప చేయాలని కోరారు.

ఆసిఫాబాద్, పీటీసీ